




జె. వేణిమాధవి
నేచురాలజిస్ట్

*సురగురు సురవరపూజిత లింగం*
*సురవర పుష్ప సదార్చిత లింగం ।*
*పరమపరం పరమాత్మక లింగం*
*తత్ప్రణమామి సదాశివలింగమ్ ॥*



**'యత్ర నక్షత్రవనం, తత్ర కురుతే రక్షణం'**

ఈ భూమి మీద ఉన్న ప్రతి మొక్క ప్రత్యేకమైనదే మరియు ఒక నిర్దిష్టమైన ఉద్దేశం కలిగి ఉన్నది. మన భూమి ఈ సమస్త విశ్వం ఇంకా సౌర కుటుం బంతో మొక్కల ద్వారా అనుసంధానం చెంది ఉంటుంది. మనం ఎరుకతో ఉన్నా లేకున్నా ప్రతి మొక్కా మన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక పరిధులను ప్రభావితం చేస్తాయి. మనం పుట్టిన సమయం బట్టి 27 జన్మ నక్షత్రాలు ఉన్నాయి. (అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి,... ఉత్తరాభాద్ర, పూర్వాభాద్ర, రేవతి) ఆ 27 నక్షత్రాలకు సంబంధించి 27 చెట్లు ఉన్నాయి. ఎక్కడ ఈ 27 నక్షత్రాలు ఉన్నాయో, అక్కడ ఉన్న అందరికీ రక్షణనిస్తాయి. మన సంబంధిత చెట్లు క్రింద నిత్యం ప్రదక్షిణ గాని, ధ్యానంగాని చేయటం వల్ల మనకున్న వ్యాధులు నివారించబడి, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఉన్నతి కలిగిస్తాయి.)

*(గత సంచిక తరువాయి)*

## మీ వృక్షం ఏది?

### 9. ఆశ్లేష నక్షత్రం - నాగ చంపా వృక్షం

| | | |
|---|---|---|
| సంస్కృత నామం | : | **'నాగకేసర'** |
| శాస్త్రీయ నామం | : | 'మేసుఅ ఫెర్రియ' |
| ప్రాంతీయ నామం | : | 'నాగకేసరము' |
| ఆంగ్ల నామం | : | 'ఐరన్ వుడ్' |





ఈ దివ్యవృక్షం మన ప్రాంతాలలో కొంచెం అరుదు. శ్రీలంకలో విరివిగా పెరుగుతుంది.

**ఔషధ గుణాలు :** రక్తవిరోచనాలు, మొలలు, లుకోరియ మొదలగు వాటి నివారణకు ఉపయోగపడుతుంది.

### 10. మఖ నక్షత్రం - వట వృక్షం

| | | |
|---|---|---|
| సంస్కృత నామం | : | **'వట వృక్షం'** |
| శాస్త్రీయ నామం | : | 'ఫైకస్ బెంగాలేన్సిస్' |
| ప్రాంతీయ నామం | : | మర్రిచెట్టు |
| ఆంగ్ల నామం | : | బన్యన్ ట్రీ |



**ఔషధ గుణాలు :** కాలిన గాయాలు, నోటి పూత, షుగరు, వాపులు, కళ్ళ క్రింది నలుపు మొదలగువాటి నివారణకొరకు ఉపయోగ పడుతుంది.



లౌకిక కార్యకలాపాలన్నీ ప్రవృత్తి ధర్మాలు. పారమార్థిక కర్మలన్నీ నివృత్తి ధర్మాలు.

# దేవారామాలు

ఆలయం నిర్మించి అందులో దేవుడిని ప్రతిష్ఠించితే అది దేవాలయము.
భగవంతుని ప్రతీకలుగా విగ్రహాలకు బదులు చెట్లు నాటితే అది దేవారామం.

అష్టదళోపరివేష్టిత లింగం - సర్వ సముద్భవకారణ లింగం
అష్టదరిద్ర వినాశన లింగం - తత్ప్రణమామి సదాశివలింగం

- బిల్వాష్టకము

ఈ ఎనిమిది పత్రాలతో శివుని పూజించినచో విశేష ఫలితములు కలుగుతాయి.

1. మారేడు



2. వావిలి



3. ఉత్తరేణి



4. వెలగ



5. జమ్మి



6. గరిక



7. ఉసిరి



8. తులసీ



ఈ మొక్కలను శివాలయ ప్రాంగణంలో విరివిగా నాటటం వల్ల ఆ ప్రాంతమంతా ఒక శక్తి క్షేత్రం ఏర్పడుతుంది. ప్రదక్షిణ చేయునప్పుడు ఆ గాలిపీల్చుట వలన ఆయా మొక్కల ఔషధ గుణములు అతి సహజముగా మనలోని రుగ్మతలను పోగొడతాయి.

(సశేషం)

* ఔషధ గుణాలు సూచనమాత్రంగా ప్రస్తావించటం జరిగింది. వైద్యుని సంప్రదించి వాటిని ఉపయోగించ ప్రార్థన.



ఆత్మజ్ఞానంతో చేసిన పని స్వయంప్రకాశం అవుతుంది.